## కురుమూర్తి స్వామి ఆలయంలో ఆల పూజలు



కురుమూర్తి స్వామి ఆలయం వద్ద బీఆర్ఎస్ నేతలతో ఆల దంపతులు

దేవరకద్ర రూరల్ (చిన్న చింతకుంట), ఫిబ్రవరి 9 : చిన్నచింతకుంట మండలం అమ్మాపూర్ గ్రామ సమీపంలోని సప్తగిరుల్లో కొలువైన కురుమూర్తిస్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి దంపతతులు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. తమ కూతురు ప్రీతిరెడ్డి వివాహ ఆహ్వాన మొదటి పత్రికను స్వామివారి పాదాల వద్ద ఉంచి పూజలు చేశారు. బీఆర్ఎస్ నేతలు ఆలకు ఘన స్వాగతం పలికారు.

## పీఏసీసీఎస్ కార్యాలయం ప్రారంభం



ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన డీకే అరుణ, చిట్టెం రామ్మోహన్ రెడ్డి

మాగనూరు, ఫిబ్రవరి 9 : మండల కేంద్రంలో కేసీఆర్ సర్కారు హయాంలో రూ.88లక్షలతో నిర్మించిన మాగనూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనాన్ని ఎంపీ డీకే అరుణ, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. కాగా, ముందుగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముందుగానే పీఏసీసీఎస్ కార్యాలయాన్ని ప్రారంభించగా,

30నిమిషాల వ్యవధిలోనే తిరిగి ఎంపీ డీకే అరుణ పీఏసీసీఎస్ కార్యాలయం కింద గల గోదాంను ప్రారంభించారు.

## అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



ఎంపీడీవో కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

- పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

మహ్మదాబాద్, ఫిబ్రవరి 9 : అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నూతన ఎంపీడీవో కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నూతన కార్యాలయాల ఏర్పాటుతో ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువవుతాయన్నారు. అనంతరం చిన్నాయిపల్లి నుంచి మంగంపేట్ తండా వరకు బీటీ రోడ్డును ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో దేవన్న, మహ్మదాబాద్ ఇన్‌చార్జి ఎంపీడీవో నరేందర్‌రెడ్డి, తాసీల్దార్ తిరుపతయ్య, పంచాయితీ కార్యదర్శులు రాఘవేందర్ రెడ్డి, హాజీ, ప్రవల్లిక, వెంకటమ్మ, అంజి, మాజీ ఎంపీపీ శాంతి, మాజీ పీఏసీసీఎస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కేఎం నారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ రాఘవేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ చెన్నయ్య, మాజీ కోఅప్షన్ రహీం, విష్ణు, ముకుందం తదితరులు పాల్గొన్నారు.

## సంతబజార్ ఏర్పాటుకు స్థల పరిశీలన



సంత కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్/కృష్ణ, ఫిబ్రవరి 9 : మక్తల్ పట్టణంలోని కోనాపూర్ రోడ్డులో గల భీ మా కాల్వ వద్ద ఆదివారం మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పట్టణ నాయకులతో కలిసి సంత బజార్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వసతులతో సంతబజార్ ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. పశువులు, గొర్రెల సంత కోసం సంగంబండ లెఫ్ట్ కెనాల్ వద్ద స్థలాన్ని పరిశీలించారు. కృష్ణ మండలంలోని కుసుమూర్తికి ఆర్టీసీ బస్సుకు పూజలు చేసి ప్రారంభించారు.

## చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

ధన్వాడ, ఫిబ్రవరి 9 : చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సహకార భారతి చేనేత కార్మికుల సంఘం నాయకుడు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మట్లాడుతూ ఈ నెల 13న జిల్లా కేంద్రంలో నిర్వహించే చేనేత కార్మికుల సమావేశంలో పలు తీర్మానాలను చేయడం జరుగుతుందన్నారు. అనంతరం కరపత్రాలను విడుదల చేశారు.

కార్యక్రమంలో ఉదయభాను, సురేందర్, బాలయ్య, రఘురాములు, నారాయణ, నర్సింహులు, వెంకటేశ్, రాజు, కుర్మన్న, గురునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్‌కు పరుగు

## పెద్ద దవాఖానలో పనిచేయని సిటీస్కాన్

- 15 రోజులుగా ఇబ్బందులు పడుతున్న రోగులు
- సేవల కోసం ప్రైవేట్ దవాఖానకు పరుగులు
- పట్టించుకోని అధికారులు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 8 : ఉమ్మడి జిల్లాలోనే పెద్ద దవాఖానకి ఆత్యాధునిక వసతులతో కూడిన సిటిస్కాన్ యంత్రం ఉందని వస్తున్న పేద , మధ్య తరగతి రోగులకు ఈ యంత్రం పనిచేయకపోవడంతో ప్రైవేట్ దవాఖానలోని ఈ సేవల కోసం వేల రూపాయాలతో ఖర్చు పెట్టి ఇబ్బందులు పడుతున్నారు. మహబూబ్‌నగర్ జనరల్ దవాఖానలో మెరుగైన వైద్యసేవలు అందుతాయని, రోడ్డు ప్రమాదాల్లో గాయాలు పాలైన క్షతగాత్రులు ఈ దవాఖానకు వైద్యసేవల కోసం వస్తుంటారు. గత 10రోజులుగా ఇక్కడ సిటి స్కాన్ యంత్రం పనిచేయకపోవడంపై రోగులు ఆవేదన చెందుతున్నారు. గతేడాది కాలం నుంచి ఈ మిషన్ తరుచూ మొరాయిస్తుండగా టెక్నీషియన్‌లు వచ్చి తాత్కాలిక మరమ్మతులు చేసి వెళ్లేవారు. ప్రస్తుతం ఆ యంత్రానికి సంబంధించి రెండు ఫ్యాన్లు పనిచేయకపోవడంతో మిషన్ వేడెక్కుతోంది. ఫలితంగా మదర్ బోర్డు కూడా పనిచేయని పరిస్థితి నెలకొన్నది. ఉమ్మడి జిల్లా నుంచి పలు చికత్స కోసం వచ్చే వారికి ఇక్కడ సిటిస్కాన్ సేవలు అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి రోజూ 70మందికి సిటిస్కాన్ తీసేవాళ్లు, మిషన్ మొరాయించడంతో వైద్యులు ప్రైవేట్ స్కానింగ్ కేంద్రాలకు తరలించడంతో స్కానింగ్‌లకు రూ. 3,500 నుంచి రూ. 7వేల వరకు ఖర్చు చేసుకొని ఇబ్బందులు పడుతున్నారు.

***కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రూ.2 కోట్లతో యంత్రం ఏర్పాటు***

మహబూబ్‌నగర్ దవాఖానలో 2016లో రూ. 1.50 కోట్ల ఖర్చుతో ఆత్యాధునికమైన వసతులతో కూడిన సిమేన్స్ కంపెనీకి చెందిన నూతన సిటిస్కాన్ మిషన్ కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేయగా 2017 నుంచి నిరంతరాయంగా సేవలు అందిస్తోంది. ఇక్కడి రోగుల సంఖ్యకనుగుణంగా రెండు యంత్రాలు అవసరంఉండగా ఒక యంత్రం ద్వారానే స్కానింగ్ సేవలు అందుతున్నాయి. టీఎస్ఎంఎస్ఐడీసీ వారే దీనిని పర్యవేక్షిస్తున్నారు. గతంలో కొన్ని విడుతలుగా ఈ యంత్రానికి మరమ్మతులు చేయించారు. యంత్రం బాగు చేసే కంపెనీకి గత కంపెనీకి కొంతకాలంగా టీఎస్ఎంఎస్ఐడీసీ నుంచి డబ్బు చెల్లించడం లేదు. దీంతో యంత్రం మరమ్మతులకు గుర్తైనా పట్టించుకోవడం లేదని సమాచారం. నిధులు లేవని మరమ్మతులకు చేయకపోవడంతో రోగులకు అందని సిటిస్కాన్ సేవలు



మహబూబ్‌నగర్ జిల్లా దవాఖానలో నిరుపయోగంగా ఉన్న సిటీస్కాన్ పరికరం

## డబుల్ బెడ్రూం అనర్హులకు కేటాయింపుపై విచారణ

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 9 : మహబూబ్‌నగర్ అర్బన్ మండలం పరిధిలోని ఎనుగొండ గ్రామ శివారులో గల సర్వే నంబరు 380 (మౌలాలి గుట్ట)లో ప్రభుత్వం నిర్మించిన డబుల్‌బెడ్‌రూంల కేటాయింపులో అవకతవకలపై విచారణ చేపట్టినట్లు మహబూబ్‌నగర్ అర్బన్ మండల తాశీల్దారు ఘన్సీరాం తెలిపారు. ఇళ్ల కేటాయింపుపై వచ్చిన ఫిర్యాదులు, సామాజిక మాధ్యమాలు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా కథనాలు, ఫిర్యాదుల ఆధారంగా విచారణ చేపట్టినట్లు తెలిపారు. ప్రత్యేక ఎంక్వయిరీ అధికారులు విచారణకు వెళ్లినప్పుడు రెండు పడకల గదులకు సంబంధించి పూర్తిగా లబ్ధిరుల వివరాలు తెలియని వారి సంఖ్య 98గా గుర్తించామన్నారు. ఇందుకు సంబంధించి అనర్హులైన లబ్ధిదారులపై చర్యలు తీసుకునేందుకు గానూ మొత్తం 98మందితో కూడిన మొదటి జాబితాను సిద్ధం చేశామని వాటిని తాసీల్దార్ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం నోటీసు బోర్డులపై అతికించినట్లు తెలిపారు. ఈ జాబితాపై ఎవరికైనా ఆక్షేపణలు, అభ్యంతరాలు ఉంటే వారం రోజుల్లో సమగ్ర వివరాలు సమర్పించాలని పేర్కొన్నారు.

## ఓటమి గెలుపునకు నాంది



సైక్లింగ్ పోటీలను ప్రారంభిస్తున్న డీవైఎస్‌వో

మక్తల్, ఫిబ్రవరి 9 : క్రీడాల్లో గెలుపు, ఓటములు సమానంగా తీసుకోవాలని ఇన్‌చార్జి డీవైఎస్‌వో వెంకటేశ్ శెట్టి అన్నారు. జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మక్తల్‌లో జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగి గోపాల్ గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యం వెలికితీసేందుకు పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యాక్రమంలో గోపాల్, రమేశ్‌కుమార్, శ్యామ్, రాకేశ్, స్వరూప, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## 14న జిల్లా స్థాయి అథ్లెటిక్ ఎంపికలు

నారాయణపేట, ఫిబ్రవరి 9 : పట్టణంలోని మినీ స్టేడియంలో ఈనెల 14వ తేదీన 11వ తెలంగాణ రాష్ట్రస్థాయి యూత్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ ఆదివారం ప్రకటనలో తెలిపారు. అండర్-14, 16, 18, 20 విభాగాల్లో ఈ ఎంపికలు ఉంటాయన్నారు. జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు ఈనెల 18, 19 తేదీల్లో హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ యూత్ కాంపిటీషన్‌లో పాల్గొంటారని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు బర్త్ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో ఉదయం 9గంటల్లోగా మినీ స్టేడియంలో హాజరు కావాలన్నారు. మిగతా వివరాలకు 9100753683, 9059325183, 9063500718 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## దరఖాస్తుల పరిశీలన

ఊట్కూర్, ఫిబ్రవరి 9 : మండలంలోని పులిమామిడి గ్రామసభకు అందిన దరఖాస్తులను అధికారులు ఆదివారం పరిశీలించారు. ప్రజల నుంచి 513 దరఖాస్తులు రాగా, అప్‌లోడ్ కోసం పరిశీలన చేపట్టినట్లు తాసీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ రాఘవేంద్రారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ భాస్కర్ పాల్గొన్నారు.

## ఐక్యంగా ముందుకు సాగాలి

దామరగిద్ద, ఫిబ్రవరి 9 : ముదిరాజ్‌లు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు. మండలంలోని క్యాతన్‌పల్లిలో ఆదివారం ముదిరాజ్‌ల సంఘం మండలాధ్యక్షుడు మొగులప్ప ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌లు రాజకీయంగా ఎదగాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐకమత్యంగా ఉండి సత్తా చాటాలన్నారు. సమావేశంలో శ్రీనివాస్, అంజి, మొగులప్ప, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## 12న విద్యార్థుల సమస్యలపై చలో ఢిల్లీ



చలో ఢిల్లీ వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ/అర్బన్, ఫిబ్రవరి 9 : గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 12న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో తలపెట్టిన చలో ఢిల్లీ పోస్టర్‌ను మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ సద్గురు సేవాలాల్ మహరాజ్ జయంతి ఈనెల 15వ తేదీన జాతీయ సెలవుదినంగా ప్రకటించాలన్నారు. లక్కీ షా బంజారా విగ్రహాన్ని పార్లమెంట్ హాల్‌లో ప్రతిష్ఠించాలని, బంజారాలు మాట్లాడే గోర్‌బోలి భాషను గుర్తించి రాజ్యాంగం 8వ షెడ్యూల్‌లో చేర్చాలన్నారు. జాతీయ స్థాయిలో బంజారాలకు ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. హాతీరాం భావోజీ మఠానికి సంబంధించిన ఆస్తులను కాపాడి, టీటీడీ బోర్డులో బంజారాలకు అవకాశం కల్పించాలని, గిరిజన యూనివర్సిటీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్‌నాయక్, మాజీ సర్పంచ్ హర్యానాయక్, కార్తీక్, అభిషేక్, నరేశ్, భూత్పూరు మున్సిపల్ మాజీ చైర్మన్ బస్వరాజు, మహబూబ్‌నగర్ మాజీ కౌన్సిలర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ మహధర్నా కరపత్రాలు విడుదల

జడ్చర్ల, ఫిబ్రవరి 9 : ఫిబ్రవరి 10న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద నిర్వహించే ప్రజాసంఘాల మహాధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని ఆదివా రం సీఐటీయూ ఆధ్వర్యంలో జడ్చర్లలో ని వ్యవసాయ మార్కెట్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జి ల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య మాట్లాడుతూ రైతులు పండించిన పం టకు గిట్టుబాటు ధరను చట్టబద్ధం చే యాలని, అందుకు అవసరమైన ని ధులు కేటాయించాలని డిమాండ్ చేశా రు. రైతుల ఆత్మహత్యలను నివారించడా నికి రుణ విమోచన చట్టం చేయాలని, ఉపాధి హామీకి రూ.2లక్షలకోట్లు కేటాయించాలన్నారు. భీమారంగంలో 100శాతం ఎఫ్‌డీఐలను ఎత్తివేయాలని, విద్యుత్‌రంగాన్ని ప్రైవేటీకరించరాదన్నారు. కార్మికుల కనీస వేతనం రూ.26వేలు ఇచ్చేలా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అమలు చేయాలని డి మాండ్ చేశారు. కార్యక్రమంలో యాదమ్మ, ఆంజనేయులు, శేఖర్, లక్ష్మీదేవి, అలివేల, నరసమ్మ, శ్రీనివాస్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు మహాధర్నాను విజయవంతం చేయాలి

మహ్మదాబాద్/గండీడ్, ఫిబ్రవరి 9 : కోస్గిలో సోమవారం బీఆర్ఎస్ నిర్వహించే రైతు మహాధర్నాను విజయవంతం చేయాలని ఉమ్మడి గండీడ్, మహ్మదాబాద్ గులాబీ పార్టీ మండలాల అధ్యక్షులు పెంట్యానాయక్, భిక్షపతి పిలుపునిచ్చారు. పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి గండీడ్ మండలాల నుంచి అధిక సంఖ్యలో రైతులను తరలించనున్నట్లు తెలిపారు.

## లారీ బస్సు ఢీ :ఆరుగురికి గాయాలు

జడ్చర్ల, ఫిబ్రవరి 9 : పట్టణంలో ఆదివారం రాత్రి లారీ, ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో ఆరుగురు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. జడ్చర్ల ఫ్లైవర్ నుంచి బాదేపల్లి వైపు వెళ్తున్న లారికి జడ్చర్ల పోలీస్‌స్టేషన్ దాటిన తర్వాత యూటర్న్‌లో కారు, ఆటో అడ్డు రావడంతో లారీ డ్రైవర్ ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో లారీ వెనుక వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. దీంతో బస్సు అద్దాలు పగలడంతోపాటు ఆరుగురు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి.

## ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

నవాబ్‌పేట, ఫిబ్రవరి 9 : మండలంలోని గురుకుంటకు చెందిన పుట్ట మధు(37) జీవితంపై విరక్తి చెంది ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. మధుకు కొంతకాలం నుంచి మూర్ఛ ఉన్నట్లు ఎస్సై తెలిపారు. మూర్ఛవ్యాధి ఉండడంతో వివాహానికి అమ్మాయిని ఎవరూ ఇవ్వడం లేదని మనస్థాపం చెంది గ్రామ శివారులోని చింత చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై వివరించారు. మృతుడి తల్లి పద్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మట్టి తరలించిన వారిపై చర్యలు తీసుకోవాలి

మరికల్, ఫిబ్రవరి 9 : అక్రమ వ్యాపారుల ఆగడాలకు అడ్డూఅదుపు లేకుండా పోతున్నదని, మట్టి దందాతో మా పొట్ట కొడుతున్నారని రైతులు వాపోతున్నారు. శనివారం ఆనంద్ అనే రైతు పొలంలో రాత్రికి రాత్రే మట్టిని తరలించడంతో ఆదివారం రాత్రి చూసి అవాక్కయాడు. అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను వేడుకున్నాడు.

## రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 9 : రథసప్తమి సందర్భంగా సిద్ధిపేట జిల్లాలో నిర్వహించిన శత సహస్ర సూర్య నమస్కారాల ప్రదర్శన, రాష్ట్రస్థాయి సూర్య నమస్కారాల పోటీల్లో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి చెందిన ఏఎస్ఐ వనజ అత్యుత్తమ ప్రదర్శన కనబర్చి రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి సాధించారు. 1,100 సూర్య నమస్కారాలతో అందరి మన్ననలు అందుకున్నారు. కార్యక్రమం వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోనూ చోటు కల్పించనున్నట్లు సిద్ధిపేట జిల్లా యోగాసన్ ప్రతినిధులు తెలిపారు.

## తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 9 : తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం (టీపీయూఎస్) మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడిగా ఉస్కిల్ల వెంకట్రాములు ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ, టీపీయూఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గంధం రాములు చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందుకున్నారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి

నవాబ్‌పేట, ఫిబ్రవరి 9 : మండలంలోని చౌడూర్‌కు చెందిన పిట్టె రమేశ్(38) చేపలు పట్టేందుకు వెళ్లి చెరువులో పడి మృతిచెందినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. శనివారం రాత్రి చేపలు పట్టేందుకు వెళ్లగా.. వల కాళ్లకు చుట్టుకొని నీటిలో మునిగి మృతిచెందినట్లు పేర్కొన్నారు. ఆదివారం రమేశ్ మృతదేహాన్ని చెరువు నీటిలో కన్పించడంతో వెలికితీసినట్లు వివరించారు. మృతుడి భార్య అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## అప్రమత్తంగా ఉండాలి

నారాయణపేట, ఫిబ్రవరి 9 : మల్టీ లెవల్ స్కీంలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ యోగేశ్ గౌతమ్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. గొలుసుకట్టు వ్యాపారాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మల్టీ లెవల్ వ్యాపారాలు పెరిగిపోతున్నాయన్నారు. మీకింద ఎక్కువ మంది ఏజెంట్లను చేర్పించి తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు పొందండి అనే వాటిని నమ్మరాదన్నారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ నేరాలకు గురైతే 1930కు సమాచారం ఇవ్వాలన్నారు.

## భూ సేకరణ చట్టబద్ధంగా చేపట్టాలి

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 9 : నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకానికి భూ సేకరణ చట్టబద్ధంగా జరగాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అకస్మాత్తుగా పొలాల్లోకి అధికారులు వెళ్లి సర్వే చేయడం వల్ల రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. అధికారుల హడావుడి వ్యవహారం వల్ల నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టు సర్వేకు ఆటంకం కలిగే అవకాశం ఉందన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం పేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి రైతులు తప్పకుండా సహకారం అందిస్తారన్నారు. గ్రామసభలు నిర్వహించి రైతులను ఒప్పించాలన్నారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, బాల్‌రాం, జోషి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హామీలన్నీ బోగస్

కృష్ణ, ఫిబ్రవరి 9 : ఆన్‌లైన్‌లో రేషన్‌కార్డులకు దరఖాస్తు చేసుకోవాలని చెప్పిన కాంగ్రెస్ తీరా మీ సేవా కేంద్రాలకు వెళ్లిన ప్రజలకు నిరాశే ఎదువుతుందని బీఆర్ఎస్ మండల నాయకుడు అమరేశ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రేషన్‌కార్డు లిస్తున్నామని మొదట దరఖాస్తులు తీసుకొని తిరిగి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం గందరగోళానికి గురిచేయడం సిగ్గుచేటన్నారు. విధివిధానాలు లేకుండా ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదన్నారు.

## రైతుభరోసా నిధులు విడుదల చేయాలి

ఊట్కూర్, ఫిబ్రవరి 9 : రైతుభరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లక్ష్మారెడ్డి, రైతుబంధు సమితి మాజీ మండలాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ దశల వారీగా నిధులను విడుదల చేస్తూ రైతాంగాన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నదన్నారు. కేసీఆర్ హయాంలో రైతుబంధు నిధులు టంగ్ టంగ్‌మని రైతుల ఖాతాల్లో పడేవని గుర్తు చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఏకకాలంలో నిధులను విడుదల చేసి రైతుల ఖాతాల్లో జమ చేయాలని సవాల్ విసిరారు.

## వేరుశనగ క్వింటా రూ.6,489

నవాబ్‌పేట, ఫిబ్రవరి 9 : నవాబ్‌పేట వ్యవసాయ మార్కెట్ యార్డుకు ఆదివారం రైతులు భారీగా వేరుశనగ తీసుకొచ్చారు. ఒక్క రోజే 8,652 బస్తాల వేరుశనగ వచ్చినట్లు మార్కెట్ కార్యదర్శి రమేశ్‌కుమార్ తెలిపారు. గరిష్ఠంగా క్వింటాకు రూ.6,489 ధర లభించగా, కనిష్ఠంగా క్వింటాకు రూ.4,069 ధర పలికినట్లు వివరించారు. కందులు క్వింటాకు గరిష్ఠంగా రూ.6,850, పెబ్బర్లకు గరిష్ఠంగా రూ.7,511 ధర లభించినట్లు మార్కెట్ కార్యదర్శి వివరించారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ


మూసాపేట(అడ్డాకుల), ఫిబ్రవరి 9 : మండలంలోని శాఖాపూర్‌కు చెందిన గోద గోపాల్‌గౌడ్ తల్లి సుందరమ్మ మంగళవారం మృతిచెందింది. ఆదివారం మాజీ జెడ్పీటీసీ సభ్యుడు రాజశేఖర్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో సింగిల్‌విండో చైర్మన్ జితేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గోద జయన్నగౌడ్, శ్రీరాములు, నాగరాజు, యాదయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, రాజేందర్, రాము, చిన్నసాగర్, శేఖర్ తదితరులు ఉన్నారు.

## సేవాలాల్ జయంతిని సాధారణ సెలవుదినంగా ప్రకటించాలి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 9 : సద్గురు సేవాలాల్ మహరాజ్ జయంతిని పురస్కరించుకొని ఫిబ్రవరి 15న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాధారణ సెలవు దినంగా ప్రకటించాలని గోర్ సిక్వాడీ-గోర్ సేనా కమిటీ జిల్లా కోఆర్డినేటర్ ముడావత్ సంతోష్ చౌహాన్ డిమాండ్ చేశారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం మెట్టుగడ్డలోని రమావత్ పంతునాయక్ గిరిజన భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి రూ.5లక్షలు విడుదల చేయాలని జిల్లా గోర్‌సేన అధ్యక్షుడు పురందాస్ పేర్కొన్నారు. కార్యక్రమంలో గోర్ సేన నాయకులు దేవేందర్‌నాయక్, వెంకటేశ్‌నాయక్, శ్రీనునాయక్, శివనాయక్ తదితరులు పాల్గొన్నారు.

**Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar**
**ARB. Claim No.276 of 2024**
**Between**
SHRIRAM RAGHAVENDRA CHITS PVT. LTD, Br.Mahabubnagar. ... **Disputant**
And
L .Venkatram Reddy and others ... **Opponents**
**NOTICE**
To
1) L .Venkatram Reddy, S/o L.Gopal Reddy, Aged : 34 years, Occ: Branch Mangar, O/o Abhiram Marketing Service Pvt. Ltd., R/o H.No.4-69, Nidjintha (V), Maddur (M) Narayanpet (D).
2) Janardhan Reddy, S/o Papi Reddy, Aged 54 years, Occ: School Asst., (Physical Science O/o ZP. High School at Bogaram (V) Kosgi (M) Narayanpet (D), R/o H.No.1-29, Pothireddy pally (V), Kosgi (M), Narayanpet (D)
3) Kurma Reddy S/o Krishna Reddy, aged 29 years, Occ: Head Constable O/o Octopus, at Ibrahimpatnam, Hyderabad, R/o H.No.4-7, Nidjintha (V), Maddur (M), Narayanpet (D).
4) Mohammad Ghouse, S/o Mohamood, Aged 50 years, Occ: Conductor, O/o T.S.R.TC Narayanapet Bus Deport at Narayanapet Town & Dist, R/o H.no.2-83/2, Nidjintha (V), Maddur (M), Narayanapet (D)...**Opponents**
Claim for Recovery of Rs.2,44,606/- (Rupees, Two Lakhs Forty Four thousand Six Hundred Six only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **22-02-2025** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
**"By the order of the Arbitrator"**
Mahabubnagar
**S. MALLA REDDY** Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

**బహిరంగ ప్రకటన**
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Mohd. Adeeb Ur Rahman S/o Hidayatullah MD, age 38 years, Occ: Business, R/o H.No.4-5-12/1, Dhoolpet, Narayanpet Dist., **Applicant/ Borrower**, Fatima Zahura W/o Abdul Rahman Shoeb, age 33 years, Occ: Business, R/o H.No.30-154/50, Malkajgiri, Hyderabad **Borrower / Prop. Holder** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లైయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
***SCHEDULE OF THE PROPERTY***
The residential Open Plot No.12A, 13 & 13A admeasuring 400.00 Sq.yrds out of Sq.No.503, (Ward No.1 & Block No.6) situated at Pallabuzurg sivar of Narayanpet Mandal, Narayanpet Dist., which is bounded as under : **East:** Plot No.19, **West:** 33'.00 Wide Road, **North:** Plot No.12, **South:** 33'.00 Wide Road.
**MALLIKARJUN** B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony,
Narayanpet. Cell: 9440393742



దేవరకద్ర : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు



నారాయణపేట : పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న మిత్రబృందం

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

దేవరకద్ర/నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 9 : జిల్లా కేంద్రంలోని ఓ కన్వెన్షన్ హాల్‌లో కౌకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 30ఏండ్ల కిందట చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఒకే వేదికపై కలుసుకొని తీపి గుర్తులను గుర్తు చేసుకున్నారు. నారాయణపేట టౌన్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో 2007-2008లో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. అనంతరం పాఠశాలకు సీసీ కెమెరాలను వితరణ చేశారు.